ANDHRA BHOOMI
ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72726
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

అధునాతనమైన
లక్కు జరీపనిగలవి
మరియు
బనారసీ కటాన్ చీరలు
ఈ వారమే వచ్చాయి
దయాల్స్
అంకీరాయి అండ్ బ్రదర్స్
హైదరాబాదు ఫోన్ 45975
(Khan & Sons)

సంపుటి 11 : సంచిక 212 * సికిందరాబాద్ 7—5—1971 శుక్రవారం * 6 పేజీలు · 13 పైసలు

బెంగాల్ సరిహద్దుగ్రామాలపై పాకిస్తాన్ బలాలకాల్పులపట్ల తీవ్ర ఆక్షేపణ

క్షమపరిహారం చెల్లించి, కప్పింపు చర్యలు నిలిపివేయాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 6 (యు. ఎన్. ఐ)

తూర్పు బెంగాల్ సరిహద్దులలో పాకిస్తాన్ సేనలు సరిహద్దు రక్షణదళాలను రెచ్చగొట్టేరీతిలో అనేకసార్లుదాడిజరపటాన్ని గూర్చి ఆక్షేపణ తెలుపుతూ 24 గంటలసేపటిలో రెండవ ఆక్షేపణ పత్రాన్ని భారతదేశం పాకిస్తాన్ ప్రభుత్వానికి అందజేసింది.

మే 1 న రాదిలపూర్ ప్రాంతంలో పాకిస్తాన్ సేనల జరిపిన కాల్పులకు ఆక్షేపణ తెలుపుతూ నిన్న భారత ప్రభుత్వం పాకిస్తాన్ హైకమిషనరుకు ఆక్షేపణ పత్రాన్ని అందజేసింది.

నేడు అందజేసిన ఆక్షేపణలో గతనెల 18 నుండి ఈ నెల 3 వ తేదీవరకు పాకిస్తాన్ సేనలు భారత భూభాగంపై జరిపిన కాల్పులను గురించి తీవ్రంగా వివరించినట్లు తెలియ జేసింది.

భారత సరిహద్దు రక్షణదళాలు ఎంతో విధేయంగానూ రెచ్చగొట్టేయత్నమూ లేయకుండానే భూభాగాలకు సమీపంలోనిచిన నివాసస్థానాలను పాకిస్తాన్ సేనలు అనేకసార్లు అతి క్రమించటమేగాక ప్రజలు తలదాచుకున్న భారత భూభాగమందలి పట్టణాలపైనా, గ్రామాలపైనా, గ్రామీణులపైనా దాడులుకాల్పులు నేడు ఆక్షేపణలో తెలియ జేసింది.

పాకిస్తాన్ సేనలు జరిపిన కాల్పులవల్ల జరిగిన అత్యవసరాలకు ఇవ్వవలసిన పాకిస్తాన్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించవలసి యుంటుందని, అంతేకాక ఇకపోతే ఇటువంటి దర్యాప్తు జరగకుండా చూసామని హామీ ఇవ్వాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేసింది.

గత నెల 19వ తేదీన ఉదయం పాకిస్తాన్ సేనలు భారత భూభాగంలోని సోనాపూర్ ప్రాంతం గ్రామాలపై కాల్పులు జరిపాయని, దర్గాపూరి గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఉన్నవ్యక్తి కుటుంబం తన ఇంటి సమీపంలో పొలంలో వ్యవసాయం చేసుకుంటూ గ్రామ కాల్పుల వల్ల మరణించాడని భారత ప్రభుత్వం తమ ఆక్షేపణలో వివరించింది.

గతనెల 22వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పాకిస్తాన్ సేనలు భారత భూభాగంలోని ఓ బీభత్సకర ప్రాంతంలోకాల్పుల జరిపాయని ఆ కాల్పులవల్ల శ్రీ రదీక్ ఖాన్ అనే భారతీయుడు పొరుగు గృహానికి నష్టం జరిగిందని అస్తి నష్టం కలిగిందని శ్రీ రదీక్ ఖాన్ తెలిపిన ఒక విషయము పాకిస్తాన్ సేనలు జరిపిన కాల్పులవల్ల తీవ్రగాయపడ్డ తగిలి మరణించిందని భారత ప్రభుత్వం ఆక్షేపణలో పేర్కొంటుంది.

గతనెల 26, 28 తేదీలలో బోనాపూర్ విభాగంలో పాకిస్తాన్ సేనలు జరిపిన కాల్పుల వల్ల భారతీయ పౌరుడైన మహారిలోదు గృహానికి నష్టం కలిగిందని, ఒకపూరికు చెందిన శ్రీ అబుల్ ఖలీల్ ఎకువులలో ఒక పశువుకు తుపాకిగుండు తగిలి మరణించిందని ఆ ఆక్షేపణలో తెలియజేసింది.

27వ తేదీన మధ్యాహ్నం 12.45గంటలకు తువరలోని బిలాసియా పట్టణంపై పాకిస్తాన్ సేనలు కాల్పులు జరిపాయి. ఆ ఎద్దు బండిలో బాలబాలికలతో పాకిస్తాన్ సేనల

పంచాంగం

శుక్రవారం మే 7

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్సంవత్సర వైశాఖ శుక్ల ద్వాదశి ఉదయం గం. 11-48 నిల వరకు తదుపరి త్రయోదశి పాడ్యమి రాత్రి గం 1-19 నిల వరకు, తర్వాత చిత్త నక్షత్రం ఉదయం గం. 7-52 నిల నుండి గం 9-41 నిల వరకు

ఉదయం ఏకాంత ప్రయాణములకూ శుభమగు కాలం వ్యాపారములకు పారంభము, క్రీడారంగ సంబంధ వివయములు ప్రయాణములు. ఉద్యోగ ప్రయత్నములు స్వేచ్ఛలేవన్ గృహనిర్మాణమందు మార్పులు బంధుమిత్రులనుండి సహాయపేక్ష శుభఫలితముం నియతాలవు

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార సంబంధ వివయములకు, సంగీత నాట్య రచన మీ తరంగ సంబంధ వివయములకు ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములు స్వేచ్ఛలేవనీకూ బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగం :— వెండి బంగారములు సోకులు పేర్లు ధాన్యధనములు మరుసు మూనెలు మూనెగింజలు ధర తగ్గును. వస్త్ర బంగారు ధర హెచ్చును

ఆంధ్రభూమి

శుక్రవారం, 7 మే 1971

సమస్యలు: సలహాలు: పాలకుల ఉక్కిత-(2)

నిరుద్యోగ బాధా నివారణకు రాష్ట్రపతి సూచించిన చికిత్సా పథకాలను రేఖామాత్రంగా పరిశీలించిన నిన్నటి సంపాదకీయ వ్యాఖ్యకు ఇది ఉత్తర భాగం:- శ్రీ గిరిగారు బెంగుళూరులో ప్రసంగించారు:- చాలా అంశాలు వివరించారు:— సరిగా అదే రోజున, మైసూరు ప్రభుత్వం జారీచేసిన ఒక వర్తమానం బెంగుళూరు నుండి వెలువడింది:- వచ్చే 10వ తేదీ నుండి మైసూరు రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలన్నీ వారానికి ఐదు రోజులు మాత్రమే పనిచేస్తాయట:- శని, ఆది, వారాలు పూర్తగా సెలవు దినాలు: వారానికి రెండు రోజులు సిబ్బంది హాయిగా విశ్రాంతి తీసుకుంటారు.

కేంద్ర సిబ్బందికి సైతం లేని సౌకర్యం మైసూరు రాష్ట్ర ఉద్యోగులకు అయాచితముగా లభించింది:— మిగతా ఐదు రోజులలోనూ డ్యూటీ సమయం ఒక గంట పెరిగితేనేంగాక, "ఐదు రోజుల వారం" ఎంతో హాయిగా ఉంటుందికదా?

మార్పునకు కారణమేమిటి? అమెరికా బిటస్‌వంటి మోతుబరి పశ్చిమ దేశాలలో కార్యాలయాలు వారానికి ఐదు రోజులు మాత్రమే పనిచేసాయి:- అంతేకాదు. రోజువారీ డ్యూటీ గంటలను కూడా క్రమక్రమంగా తక్కువ చేసున్నారు: ఆధునిక యంత్రాల వినియోగం ఉద్యోగుల సమర్థత. రానురాను పెరుగుతున్నాయి గనుక తక్కువ సమయంలో ఎక్కువ పని సంతృప్తికరంగా పూర్తి అవుతున్నది. ఉత్సాహముగా ఏకాగ్ర దృష్టితో పని చేయడానికి వసతులూ సదుపాయాలూ అన్నీ సమృద్ధిగా అమర్చిన వాతావరణంలో. మనిషి సోమరిగా ఉండలేడు:- కాలాన్ని వృథా చేయలేడు:- సోమరితనం పనిపట్ల విముఖతా మానవుడి సహజ లక్షణాలు కావు:- పరిస్థితుల ప్రభావంవల్ల అలా తయారవుతాడు:- సామాన్య సత్యమిది.

మైసూరు పరిపాలకులలో అకస్మాత్‌గా భావ విప్లవం వచ్చి, కార్యాలయాలన్నింటిలో నూ ఆధునిక సదుపాయాలను అమర్చారా?- ఉద్యోగుల ప్రతిభా, కార్యదీక్షా అమాంతం పెరిగాయా?

అలాంటి "పరమాదాలు" జరగలేదు:- ప్రభుత్వం పరిష్కరించలేని సమస్య వచ్చి పడింది:- బస్సు రవాణా సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయి. ఆఫీసు టైములో రద్దీ ఎక్కువ:- బస్సులు తక్కువ:- ఉదయం తొమ్మిదీ, పదీ, గంటల వేళా. సాయంత్రం ఐదారు గంటల సమయంలోనూ. నిటి బస్సు ప్రయాణికుల సంఖ్య విపరీతం:- ట్రాఫిక్ అవసరాలను తీర్చగలిగే సంఖ్యలో బస్సులు నడిపించే శక్తి ప్రభుత్వానికి లేదు.

తన అసమర్థత సమస్యను మైసూరు ప్రభుత్వం హాయిగా పరిష్కరించింది:- పనిగంటలను కోటాచేం సాగదీసి. ఆటోటూ సవరించింది:— మొత్తం వారంలో పని గంటల లెక్కలో తేడా రాదుగనుక "శనివారంనాడు ఐదు" అనేసింది.

ఇక్కడ ఒక అంశాన్ని గమనించాలి:- రవాణా బస్సు సర్వీసువారి సదుపాయాన్ని అనుసరించి ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తాయి:- అంతేగాని ప్రభుత్వం అవసరాల ప్రకారంకాదు:— ఆఫీసులకు ప్రత్యేక వ్యక్తిత్వం లేదు: సిబ్బందికి ప్రత్యేకముగా బస్సు సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడం సముచితమూ లేక రవాణా సదుపాయాలు మెరుగుపరచడం లేదుగనుక. ఆఫీసులను వారానికి రెండు రోజులు మూసివేయడం గొప్ప నిర్ణయమా?

ఒక్క సమస్య తీసుకుని, యింతగా సాగదీయడం దేనికని సహృదయులు ప్రశ్నిస్తారు:- నిజమే. ఒక రకంగా యిది చాలా స్వల్ప విషయం:— కాని. ఒక్కచిన్న విషయాలే ఒకొక్కసారి జాతీయ సమస్యల విషయంలో పాలకవర్గంవారి అసమర్థతనూ, ధైర్యరహిత సంకుచితాన్ని ప్రస్ఫుటంగా ఆవిష్కరిస్తాయి

ప్రభుత్వ కార్యాలయాలు ఆధునికరీతులలో పని చేయాలి:- జనావళికి సర్వ విధాలా తోడ్పడాలి:- శాశ్వతమూ సిబ్బందినీ ఎక్కువ చేయగానే సత్ఫలితాలు రావు:- చాలీచాలని జీతాలతో బాధపడే ఉద్యోగులు వేసవలున్న. వ్యవసాయపరమైన మార్పులు రానంతవరకూ పరిపాలనా యంత్రాంగం ప్రజలకు సహాయపడనేరదు:— బహుముఖమైన పౌరసీ సమస్యలు అటుంచుదాము:- యంత్రాంగం చక్కచక్క తిరగాలికదా? ప్రభుత్వ కార్యాలయాలలో అడుగు పెడితే కనిపించేవి చీకటి గుహలవంటి గదులు:- వాటిలో క్రిక్కిరిసి కూర్చున్న చిన్న శేషుల ఉద్యోగులు:- గుట్టలుగుట్టలుగా పేర్చిన దస్తరాలు:- ప్రయోజనం ఎన్నడో నశించిన రూల్సు ప్రకారం "ఫైల్స్" క్రిందికీపైకి తిరుగుతూంటాయి:- ఒక అర్థకతీవి దరఖాస్తును యిరవైమంది. ఉద్యోగులు పరిశీలించాలి:- "నోట్స్ వ్రాయాలి:- ఒక టేబిల్ నుండి పక్కనే ఉన్న టేబిల్‌కు దస్తరం చేరడానికి రోజులు వారాలు పడుతుంది:- సిబ్బంది లో ఉత్సాహం కానరాదు: కుల, మత, ప్రాంతీయ తత్వాల చీకటికు:- నిర్దిష్ట కొలత, ప్రమాణాలు;— వినుగుదల.

ఉద్యోగులను విమర్శించడం తగదు:- పరిస్థితులు అలాంటివి - చొరవ తీసుకుని పనిచేస్తే ప్రమాదం;- చిన్న పొరపాటు జరిగినా సవాలక్ష సంజాయిషీలు చెప్పాలి:- అధునిక సౌకర్యాలుండవు:- పైగా, ఉద్యోగాలు కుల, మత ప్రాంతీయ, సిఫారసుల ననుసరించి లభిస్తాయి:- అభిరుచికి ప్రతిభకూ విలువలేదు:- సైకాలజీ పరీక్షలు లేవు:- పై అధికారి చెప్పినది శిలాశాసనం:- క్రింది ఉద్యోగి పాటించి తీరాలి:- కనీసం తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించే అవకాశం కూడా లేదు అలాంటి వాతావరణంలో వ్యవస్థ ఆధునీకరణకు ఆస్కారం శూన్యం:- మౌలిక ప్రతిభ నిరూపణ సంప్రదాయ సమ్మతం కాదు

దేశంలోని ప్రయివేటు సంస్థలలో కూడా అదేవరిస్థితి:- ఎటు చూసినా బ్యూరోక్రసీ:- ఫ్యూడల్ మనస్తత్వం:- ప్రయివేటు రంగం కొంతలో కొంత నయమని అంగీకరించినా. ఆధునిక దృక్పథం చాలా అరుదుగా కనిపిస్తుంది:- నర నరాలలోనూ ఫ్యూడల్ సంస్కృతి జీర్ణించిన జాతి మనది

దేశంలో క్యాపిటలిస్టులూ ఇంపీరియలిస్టులూ ఉన్నారని "అభ్యుదయవాదులు" ఎంత ఘోషించినా నిజమైన క్యాపిటలిజమ్ ఎక్కడా లేదు:- ఉంటే కొంచెం మేలు జరిగేది:- అదొక వరణాసుడిక అని "అభ్యుదయవాదులు" విస్మరించరాదు:- కోటీశ్వరులైన పారిశ్రామిక యజమానులున్నారు గాని ఆంతర్యంలో వాళ్లు కేవలం గల్లాపెట్టె వ్యాపారులు:- వాళ్ల మనస్తత్వం, వ్యాపార విధానాలూ, క్రిందటి శతాబ్దం నాటివి

అలాగే దేశంలో సామ్యవాదులూ ప్రగతి ప్రియులూ, లేరు: స్పష్టమైన ధ్యేయాలు లేని తిరుగుబాటు దారులున్నారు: ఉగ్రవాదులూ, హింసాప్రియులూ ఉన్నారు: సామాజిక జీవనాన్ని అయోమయం చేసున్నారు గాని ఉగ్రాభ్యుదయవాదులు ప్రజలలో బాధ్యతాయుత నవచైతన్యాన్ని కలిగించలేకపోతున్నారు.

అందుకే నక్సలైటులూ మార్క్సిస్టులూ. హింసాకాండనూ. అరాచకాన్ని సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు గాని. మానసిక విప్లవాన్ని సాధించలేక పోతున్నారు:- వృథా రక్తపాతం దేనికి?

సామ్యవాద సరళి సమాజ నిర్మాణాన్ని వాగానం చేస్తున్న ప్రధాని శ్రీమతి గాంధీ. అధికార కాంగ్రెస్ పార్టీ వారూ. యింత వరకూ, పాత పరపడినే అనుసరిస్తున్నారు:- బ్యాంకుల జాతీయకరణా రాజభరణాల తుదిచి వేతా. ఇత్యాది సంస్కరణ శాసనాలు ప్రజలలో ఆశలు పెంచుతాయి గాని భావ విప్లవాన్ని సాధించలేవు: రక్షా కార్మికులకూ, టాక్సీ డ్రయివర్లకూ బ్యాంకులు రుణాలిస్తున్నాయి నిజమే:- వాళ్లతోపాటు ప్రయివేటు వ్యాపార సంస్థలకు సైతం యిస్తున్నాయి:- రేడియోలూ. టాక్సీస్టర్లూ. విక్రయించే దుకాణం ఒకటి రెండు లక్షల రూపాయిల గుణం తీసుకుంటుంది;- ఐతే ఎంత మందికి ఉద్యోగాలిస్తుంది?- అది కీలక ప్రశ్న:- విప్లవకరమైన లాభాలారిస్తుంది:- అంతవరకూ బాగుంది:- ఆ విధముగా కోట్ల కొలది రూపాయలు వ్యాపార సంస్థలకు రుణాలిస్తున్న ప్రభుత్వ బ్యాంకులు ఉపాధి కల్పన అవకాశాలను ఎక్కువ చేస్తున్నాయా, లేక పరిశ్రమవేటు ధనిక స్వాములకు అధికలాభాలార్జించి పెడుతున్నాయా?

—బ్యాంకుల జాతీయకరణ మూల ప్రయోజన మేమిటి? పేకటి ధనాన్ని పెంచడమా?

విదేశీ యాత్రికుల సుఖాలకోసం సలభై అంతస్తుల హోటళ్ల నిర్మాణం ముఖ్యమా. గ్రామాలలోనూ. పట్టణాలలోనూ మురికి వాడలను కూలదోసి, చక్కని కాలనీలు కట్టడం ముఖ్యమా?- "జంబో" జెట్ విమానాల కొలుగోలు ముఖ్యమా, త్రాగడానికి నీరు లేక అలమటించే గ్రామీణులకు నిటి వసతి కల్పించడం ప్రధానమా?- విదేశ యాత్రికులూ. జంబో విమానాలూ. మారక ద్రవ్యాన్ని ఆర్జించడం కోసం అవసరమని ఎంతగా సంజాయిషీ చెప్పినా. లాభంలేదు:- జాతీయ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తే, విదేశ మారకం అవసరం తగ్గుతుంది:- దేశంలోని వనరులు సద్వినియోగమైతే, ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు ఏర్పడుతాయి:- సాంకేతిక ప్రతిభ జాతిలో కొల్లలుగా ఉంది:- ప్రోత్సాహం లేక నీరసిస్తున్నది:- తగుపాటి దిగుమతుల అగత్యాన్ని ఎవరూ కాదనరు:- ఐతే. ఎగుమతులతో "బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్"ను సమతూకంలో ఉంచవచ్చును:- సూత్రం ఏదైనా సరే చాందసం వరకు సాగదీయరాదు: విదేశ మారకంకోసం మితిమీరిన ఆరాటం వివరకు జాతీయ ఆర్థిక రంగాన్ని గాయపర్చరాదు

పౌత్య పునకాల ఆర్థిక శాస్త్ర పండితులు చాలా గొప్పవారు:- ఐతే. గ్రంథాలలోని సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక రంగం ప్రవర్తించాలంటారు:- జాతుకు జీవన యథార్థాలకంటె ఉమ్మడికి కొరగాని పుస్తక సూత్రాలు అమూల్యమైనవి:- మంచం కంటె మనిషి కొంచెం పొడుగా ఉంటే అమెరికు కాళ్లు ఖండించాలంటారు:- పొట్టగా ఉంటే కాళ్లు సాగదీయాలంటారు:— మనిషిని హింసించడానికి బడులు, మంచం అవతల పారేస్తే బాగుంటుందని ఎంత ఘోషించినా వినరు.

యోజనా భవనంలోని ఆర్థిక శాస్త్ర పండితులు, వృత్తి రాజకీయ నాయకులు. సోవలిసులు, అందరూ కలిసి దేశంలో నిరుద్యోగ నివారణకూ 'ఉపాధికల్పనకూ పథకాలు తయారు చేస్తున్నారు:- గడపల కొలదీ సలహాలు అందిస్తున్నారు:- ప్రజలతో సంబంధం లేని బ్యూరోక్రసీ అధికారులూ, వృత్తి రాజకీయ నేతలూ, పథకాలను అమలుపరిచే బాధ్యతను స్వీకరించారు;- ఫలితాలను చూస్తున్నాము.

ఢిల్లీకి సమితి కాందిశీక వ్యవహారాల పరిశీలక బృందం రాక

మూర్తి మే 6 యు.ఎన్.ఐ

సమితి కాందిశీక వ్యవహారాల హైకమిషనరుకు సహాయపడడం నిమిత్తం ఢిల్లీకి వస్తున్న సమితి కాందిశీకుల అవసరాలను పరిశీలన చేయడానికి ఈ రోజు ఇక్కడికి వచ్చింది ఈ బృందంలో సమితి కాందిశీక వ్యవహారాల డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ మెకి. రామన్‌జేమన్ వీరు ఉన్నారు.

రేడియో సమితి అభివృద్ధి కార్యక్రమం పరిపాలక డాక్టర్ జాన్‌పీక్ డెర్మిడ్ ఈ బృందం భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరుపుతుంది కాందిశీకులకు సంబంధించి కూడా చర్చించుతుందని తెలిపారు

స్వాధీన బంగ్లా బేతార్ కేంద్రం ఏర్పాటుపై ప్రొఫెసర్ ఖాదిరీ వివరణ

అగరలా మే 6 యు.ఎన్.ఐ

స్వాధీన బంగ్లాదేశ్ బేతార్ కేంద్రం ఒక శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్ అని అవామీ లీగ్ నాయకుడు ఒకరు పేర్కొన్నారు

ఏజిల్ రెండవ తేదీన చట్టాగ్రామ్ రేడియో సేవలపై బాంబులు వేసినవారు బంగ్లాదేశ్ ప్రతినిధులు ఈ ట్రాన్స్‌మిటర్‌ను తప్పించి తీసుకువచ్చారని పశ్చిమ బంగాలోని గస్పారియా కళాశాల ప్రొఫెసర్ ఎ.కె.ఖాదిరీ నేడు యు.ఎన్.ఐ కి తెలిపారు చెప్పారు

అయనకొత్తగా ఏర్పడిన బేతార్ కేంద్రాన్ని నిర్వహించారు అతర్జాతీయ వివిధ పదేశాలలో జరిగిన పోరాటంలో పాల్గొన్నారు కూడా

చట్టగ్రామ్ రేడియో కేంద్రాన్ని స్వాధీన బంగ్లా బేతార్ కేంద్రంగా మార్చివేసినవల నిందని కొంతమంది విద్యార్థులు మార్చి 16వ తేదీన రేడియో కేంద్రంలోని సిబ్బందిని బెదిరించి బేతార్ కేంద్ర అధ్యక్షుడిని గురించి చెప్పిన ఖాదిరీ అన్నారు

ఈ రేడియో కేంద్రం స్వాధీన బంగ్లాదేశ్ బేతార్ కేంద్రంగా మారడం తేలికగా అయినప్పుడు విమోచనపదకాలకు జాయకత్వం వహించిన మేజర్ జియాఉర్ రహమాన్ అక్కడికి వచ్చి మార్చి 27వ తేదీన రేడియోలో ప్రసంగించినా బంగ్లాదేశ్ జాతీయతకు ప్రభుత్వం ఏర్పడినట్లు ప్రకటించారని ఖాదిరీ చెప్పారు

ఈ ప్రభుత్వం పేరుమొదట విప్లవమని పేరుకూడా తీసారు అంటే అసెంబ్లీ గత్యంతరం అయిన నేపథ్యాన్ని ప్రకటించారని ఖాదిరీ చెప్పారు

ఈ ప్రభుత్వం పేరుమొదట విప్లవమనే పేరుకూడా తీసారు అంటే అసెంబ్లీ అసెంబ్లీ గత్యంతరం అయిన నేపథ్యాన్ని ప్రకటించారని ఖాదిరీ చెప్పారు

రేడియో కేంద్రంపై బాంబులు వేసిన వరకు ఎడతెగకుండా ఏడుగంటలకుండా రెండు గంటలు మాత్రమే ప్రసారాలు సాగేవి. సాయంత్రం పూట సిబ్బంది వచ్చి తాళం తాళి అందులకు మేజరీ జియా ఖాన్ మూడు వందల మంది ముక్తిఫౌజు సైనికులను రేడియో కేంద్రంపై కాపలా ఉంచారని ప్రొఫెసర్ ఖాదిరీ చెప్పారు

ఈలోగా బయటకు రేడియో టాన్సమిషనుకు కలిపే తీగలు బాంబువేసారు

అతర్వాత రేడియో కేంద్రాన్ని మరమ్మతు చేసి ప్రసార కార్యక్రమాలు నిర్వహించినప్పుడు సమయంలో ఏప్రిల్ మూడవ తేదీన రేడియో కేంద్రంపై దాడులను తోడారు

ఈలోగా ముక్తిఫౌజు రేడియో కేంద్రం భద్రతకు ఆ ప్రాంతాలను స్వాధీనం చేసి ఆ కేంద్రంలోని ఒక శక్తివంతమైన ట్రాన్స్‌మిటరును ఒక ఉక్కుకవచంలో అమర్చి పక్కన రెండవ తేదీన తీసుకువచ్చారు

ఈ ట్రాన్స్‌మిటరే బంగాదేశ్‌లోని ఏదేని ఒక వదేశం నుండి స్వాధీనబంగ్లాదేశ్ బేతార్ కేంద్రంగా కార్యక్రమాల నిర్వహిస్తున్నదని ప్రొఫెసర్ ఖాదిరీ చెప్పారు.

పాక్ కాల్పులకు ఆక్షేపణ

(1వ పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం పాక్ ప్రతిచర్యను పూర్తిగా ఖండించింది

పాక్ ఆరోపణలు నిరాధారం

తూర్పు బెంగాల్‌కు భారత ప్రభుత్వం రక్షణ పొడిగిని అందజేస్తున్నదని. మన సైనికులు దళాలు తూర్పు బెంగాల్ లోనికి తరలి వెడుతున్నాయనీ పాక్ ప్రభుత్వం చేసిన ఆరోపణలు కేవలం నిరాధారమేకాక అసత్యంకూడా అవునని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

పాక్ సైనికరేఖల గూర్చి వారు కార్యకలాపాలు రేడియో సందేశాలు ఏవి మన్నది అక్కడి బాస్ ఇటీవల చేసిన ప్రకటనలో భారతదేశం వెంట ఎక్కువ సైనిక దళాలను తూర్పు పాకిస్తాన్‌లోకి పంపుతున్నదనీ అయితే పాకిస్తాన్‌లో

శవకళా మందిరం ప్రారంభోత్సవ సభలో రెవెన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి పాల్గొంటున్నప్పటి చిత్రం. నేవీ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ ఎం. కె. బాలచంద్రన్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు

కళా కళాకేంద్రం ఆధ్వర్యాన నృత్య ప్రదర్శన

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ మే 6

సికింద్రాబాద్ లోని కళా కళాకేంద్రం ఆవరణలో ఇటీవల నృత్య ప్రదర్శనం జరిగింది.

రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి

కుమారి శాంతి వేదాంతం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇస్తున్న చిత్రం.

ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు నేవీ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ ఎం. కె. బాలచంద్రన్ అధ్యక్షత వహించారు

సంగీత, నృత్యాభిమానులకు, యీ కళా కేంద్రం చేస్తున్న కృషిని శ్రీ తిమ్మారెడ్డి ప్రశంసించారు

ఈ సంస్థ అభివృద్ధికి శక్తి కొలది సహాయం చేయగలనని మంత్రి హామీ ఇచ్చారు

హిందూస్తానీ శాస్త్రీయ సంగీత కచేరీ కూడా జరిగినది కుమారి శాంతి వేదాంతం శ్రీమతి గీత యీ కార్యక్రమాలను శ్రీ పొలగమ్మి విశ్వనాథం వేదాంతం జగన్నాథశర్మ సహాయంతో సమర్పించారు.

స్వర్గీయ కాదేపల్లి కేశవశాస్త్రి స్మృతి చిహ్నంగా గత అక్టోబర్ 2 వ తేదీన యీ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు సంగీతం నృత్యం చిత్రలేఖనంలో యీ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారు

సూతన కార్యవరం

కేంద్రం నూతన కార్యవర్గం ఇటీవలనే ఏర్పాటైనది బ్రిగేడియర్ టి కె ఎస్. శ్యాంగరాజ్ చైర్మన్. లెఫ్టినెంట్ కర్నల్ టి ఎస్ ఎస్ మూర్తి అధ్యక్షులు. శ్రీ ఎస్ శ్రీరామమూర్తి ఉపాధ్యక్షులు. శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి కుమారి టి ఎస్ లక్ష్మి సంయుక్త కార్యదర్శి కోశాధికారి శ్రీ కృష్ణమూర్తి సంయుక్త కార్యదర్శి శ్రీమతి టి అర్ లక్ష్మి డైరక్టరు.

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం అనందదాయకంగా వున్నదా, లేక [illegible] రాల అనుభవం గల డా॥ మల్లిక్ స్పెషలిస్టు [illegible] ప్రదర్శించింది బలహీనతకు సరాలు బలహీనతకు నిశ్చయించి [illegible] యైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాల నుంచి ఏద్యమవేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు. ఆయనను మీరు సంప్రతించి కోల్పోయిన జీవితమును తిరిగి పొందండి బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖవంతం చేసుకోకూడదు. చికిత్స గోప్యముగా జరుపబడును మందులు యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00 నుంచి 8-00 వరకు ఫోన్ నంబర్ 81403

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్ పక్క. వన్నుభాయి బారాయిగూడ బోర్డస్ హైదరాబాద్

(BAP)

ఈజిప్ట్ నాయకులతో రోజర్స్ చర్చలు

కైరో మే 6 రాయిటర్,

అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి విలియమ్ రోజర్స్‌తో అరబ్‌రిపబ్లిక్ నాయకులు గన్న జరిపిన చర్చలలో ఇజ్రాయిల్‌తో శాంతి తదుర్పు కోసడానికి నూయత్న కాలపను తిరిగి తెరువడానికి ఈజిప్ట్ విధించిన షరతులపై నృష్టికరణలు ఇచ్చారు

1967 లో అరబ్-ఇజ్రాయిల్ యుద్ధ సమయంలో తాత్కాలికంగా మూసివేసుకున్న దౌత్య సంబంధాలను పునరుద్ధరించు కోవడాన్ని గూర్చికూడా ఉభయ దేశాల నాయకులు చర్చించినట్లు తెలుస్తున్నది

దానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని సమస్య అలానే ఉన్నదని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి రాజధానికి కాస్త్రి చెప్పారు

అరబ్ రిపబ్లిక్ ప్రధాని మహమ్మద్ ఫౌజి విదేశాంగ మంత్రి మహమ్మద్ రోజర్స్‌తో సుమారు ఆరున్నర గంటల సేపు జరిపిన చర్చలపట్ల స్వల్ప సంతృప్తిని ప్రకటించారు

చర్చలు జరగడమే శాంతికి కొంత దోహదమని తారన్నారు

చర్చల వివరాలలో "పరోక్ష వృద్ధి" అనే పదం వాడడానికి సంకోచిస్తున్నానని అయితే ఉభయ పక్షాల అభిప్రాయాలపై స్పష్టీకరణలు లభించాయని స్వేచ్ఛగా చెప్పగలనని అమెరికా ప్రతినిధి మెక్లాస్కీ అన్నారు

ఐక్యరాజ్య సమితి ప్రతినిధి గున్నార్ జారింగ్ శాంతియత్నాలకు దోహదంచేయడమే రోజర్స్ చర్చల ప్రధానోద్దేశమని ఆయన చెప్పారు.

అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి

వాలేరుమండల రెల్వే వినియోగదారుల సలహా సంఘ సమావేశం

విజయనగరం, మే 6

ఉత్తరాంధ్రలో వాల్తేరుమండలంలోని వివిధ రెల్వేస్టేషనులలో రెల్వేకోచగన సౌకర్యాలు ఏర్పాటుచేశారు మండలంలోని అన్ని స్టేషనులలో ప్రయాణీకులకు తగిన సౌకర్యాలు సమకూర్చడం జరిగింది

విజయనగరంలో గత ఏప్రిల్ 20వ జరిగిన ఆగే యి రైల్వేలోని వాల్తేరు మండల రైల్వే వినియోగదారుల సలహా సంఘ సమావేశంలో వాల్తేరు మండలాధికారి శ్రీ ఎమ్. జి వర్మ ఈ వివరాలను వెల్లడించారు

వాల్తేరు స్టేషనులో అత్యవసర పరిస్థితులలో లైటింగ్ ఏర్పాట్లు మెరుగు పర్చడానికి ఎలక్ట్రిక్ జనరేటర్ కొనుగోలు చేయబడుతుందనీ ఈ సంవత్సరాంతంలోగా దానిని వాడుకలోనికి తీసుకురాగలమనీ ఆయన అన్నారు విజయనగరంలో కూడ లైటింగ్ ఏర్పాట్లు పెరుగుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు

మండలంలో ఏర్పాటుచేసిన అనేక ఇతర సౌకర్యాలను గురించి కూడ శ్రీ వర్మ వివరించారు రైళ్ళ నియమిత రాకపోకలకు ప్రజల పరిజ్ఞానకంగా తయారయిన అలారంగొలను దురినియోగాన్ని అరికట్టడానికి ఆకస్మిక దాడులు జరపడంద్వారా మండలం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని వివరించారు ఈ శ్రమలో పాలొంటున్న సిబ్బందిపై కొందరు దుండగులు జరిపే దౌర్జన్యాలను ఆయన తీవ్రంగా గర్హించారు

రైళ్లలో దొంగతనాలు జరుగుతున్న పలు సమస్యల పరిష్కారానికిగాను పలువురు సలహా సంఘ సభ్యులు తమ సహాయ సహకారాలందించితే రైలు వినియోగదారులకు మేలయిన సౌకర్యాలు కల్పించడానికి వీలవుతుందని శ్రీ వర్మ పేర్కొన్నారు.

ఆకాశవాణి ఇంగ్లీషులో శిక్షణ కార్యక్రమాలు

హైదరాబాద్ మే 6

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుంచి వచ్చే ఆదివారం, బుధవారం ఉదయం 7గంటల 15నిముషాలకు యువవాణి కార్యక్రమంలో. నగరంలోని ఇంగ్లీషు బోధన వ్యవహారాల కేంద్రదర్శకుడు ఇంగ్లీషు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. పెద్దన పాఠశాలలోని ఈ కార్యక్రమం జూన్ 20, వరకు కొనసాగుతుంది ఈ కార్యక్రమాలను హైదరాబాద్-బి కేంద్రం నుంచి వినవచ్చు.

డి.వి. స్వామి ఆర్య స్మృతిపట్ల సంతాపసభ

నిజామాబాద్ మే 6

నిజామాబాద్‌లోని ఆర్యసమాజ భవనంలో గత గురువారం నాడు సమాజ సభ్యులు పురప్రముఖులు సమావేశమై నిజామాబాద్ ఆర్యసమాజ సంస్థాపకుడు, ఆర్యసమాజ సిద్ధాంత ప్రచారకుడు శ్రీ డి వి స్వామి స్మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు

ఈ సభకు స్థానిక ఆర్యసమాజ సభ్యులు శ్రీ మునిపల్లి గంగారాం ఆర్య అధ్యక్షత వహించారు

శ్రీ డి. వి స్వామి గతజీవితాలను వివరించి శ్రీయుతులు యస్ నరిసింగరావు, సుబ్బారావు లోకవల్లర్ ప్రభృతులు ప్రసంగించారు

సభాధ్యక్షుడు తమ విచారాన్ని వ్యక్తపరుస్తూ శ్రీ స్వామి అజన్మ బ్రహ్మచర్యాన్ని స్మరించి దేశ పర్యటనలేకుండా ప్రజలు ఆర్యసమాజ సిద్ధాంతాలను ఆదరించునట్లు సమాజపరంగా చేసారని అన్నారు

అతిథ్యాత్మ సభికులు శ్రీ స్వామి ఆత్మశాంతికై 2 నిమిషాలు మౌనం పాటించారు

సమాజ కార్యదర్శి వందన సమర్పణ చేశారు

పాకిస్తాన్ కోరేపక్షంలో తూర్పు బెంగాల్‌కు అమెరికా సహకారం

వాషింగ్టన్ మే 6 (రాయిటర్)

పాకిస్తాన్ ప్రభుత్వం కోరిన వెంటనే తూర్పు బెంగాల్‌కు సహాయపడ నున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది

తూర్పు బెంగాల్‌కు ప్రస్తుతం భారీ సంఖ్యలో ఆహార ధాన్యాలు కొనవలసి నిల్వలు ఉన్నాయని పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికాకు తెలిసినదని విదేశాంగ శాఖ ప్రతినిధి బార్లెస్ బే తెలియ చేశారు.

తీర్థప్రాంతం దీవులకు పాక్ విమానాల ద్వారా ఆహారధాన్యాలసరఫరా

ఢాకా మే 6 (ఎ ఎస్ పి.)

తూర్పు బెంగాల్‌లో బరిసాల్ జిల్లాలో తీరానికి అభిముఖంగా ఉన్న దీవులలోని ప్రజలకోసం పాకిస్తాన్ వైమానిక దళం విమానాలు నిన్న సుమారు పన్నెండు టన్నుల ఆహార ధాన్యాలను విమానాలలో నుండి జారవిడిచినట్లు తూర్పు పాకిస్తాన్ సైనిక వార్తాసంస్థాధికారులు ప్రకటించారు

గత నవంబరులో సంభవించిన తుఫాను ఫలితంగా అత్యంత తీవ్ర నష్టం జరిగిన ప్రాంతాల జాబితాలో ఆ రెండు దీవులు ఉన్నాయనికూడా పాకిస్తాన్ వార్తా సంస్థ పేర్కొన్నది

తూర్పు బెంగాల్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ టిక్కా ఖాన్ గత మంగళవారం నాడు కెనడా హైకమీషనర్‌తో కలసి బరిసాల్ ప్రాంతం సందర్శించి వచ్చిన మీదట విమానాలనుండి ఆహార ధాన్యాల సరఫరాకు ఉత్తర్వు చేశారని వార్తా సంస్థ ప్రకటన తెలుపుతున్నది.

బర్మా నుండి మరి 1500 మంది భారత భారతీయుల రాక

రంగూన్ మే 6 (పిటిఐ)

బర్మాలోని భారత జాతీయులు 16 వందల మందిని నిన్న రంగూన్‌నుండి నౌకలో ముదాను పంపించారు

ఈ నౌక 9వ తేదీన ముదాను రేవు చేరుకుంటుంది

1964 సంవత్సరంలో బర్మా లో ని భారత జాతీయుల తరలింపు ప్రారంభమైన నాటినుండి భారత జాతీయులను నౌకలో స్వదేశానికి తరలించడం ఇది 108వసారి

ముప్పయి ఆరువేల మందిని తరలించేందుకు ఈనౌక మరికొన్ని తడవలు తిరుగాల్సి ఉన్నది

సింహళంలో 4 వేల మంది తిరుగుబాటుదారుల లొంగుబాటు

కొలంబో, మే 6 (పిటిఐ యు ఎన్ ఐ)

ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నిర్ణయించిన నాలుగు రోజుల గడువులోగా సుమారు నాలుగువేల మంది తిరుగుబాటుదారులు అధికారులకు లొంగిపోయారని ప్రభుత్వ వర్గాలవారు నిన్న ప్రకటించారు

అయుధాలతోసహా అధికారులకు లొంగిపోవడానికి ప్రధాని శ్రీమతి బండారునాయకే తిరుగుబాటు దారులకు నాలుగు రోజుల గడువు ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే ఆ గడువు ఈనెల 4వ తేదీతో ముగిసినది

సింహళంలో వివిధ కేంద్రాల నుండి అందిన సమాచారం ప్రకారం 3978 మంది తిరుగుబాటుదారులు లొంగిపోయారనీ, మరికొన్ని కేంద్రాల నుండి సమాచారం ఇంకా అందలేదని ప్రభుత్వ వర్గాలవారు చెప్పారు

నాలుగు రోజుల గడువులో చివరిరోజు మంగళవారంనాడు వివిధ ప్రాంతాలలోని ఎలక్ట్రిసిటీలు రెవిన్యూ ఆఫీసులు పోలీసు స్టేషను సైనిక శిబిరాల వద్దకు చిన్న చిన్న జట్టుగా వచ్చి 2244 మంది తిరుగుబాటుదారులు లొంగిపోయారు

తిరుగుబాటుదారుల మొత్తం సంఖ్య 16 వేలు ఉండవచ్చునని అంచనా వారిలో నాలుగు వేల మందిని ఇదివరకే నిర్బంధించి ఉన్నారు ఇప్పుడు మరో నాలుగు వేల మంది లొంగిపోవడంతో సగానికి సగం మంది తిరుగుబాటుదారులు ప్రభుత్వము చేతిలో ఉన్నారు

ప్రధాని ప్రకటించిన నాలుగు రోజుల గడువు ముగిసిన అనంతరం. ప్రభుత్వానికి లొంగకుండా ఉన్న "జే-గువేరా" వర్గానికి చెందిన తీవ్రవాదుల సావదులపై సైనికులు దాడులు ప్రారంభించినట్లు తెలుస్తున్నది

ముఖేల్‌లో శ్రీ కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవం

ముఖేల్, మే 6

స్థానిక "శ్రీనగరేశ్వర, జనార్దనస్వామి" వారి ఆలయంలో ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యాన గత మంగళవారంనాడు శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం జరిగింది

శ్రీ కన్యకా పరమేశ్వరిని వ్యాఘ్ర వాహనంపై ఆసీనులచేసి దేవాలయ ఆవరణలో ఉత్సవం జరిపారనీ శ్రీ నగరేశ్వరస్వామి శ్రీ జనార్దనస్వాములకు జరపిన పూజలు నైవేద్యాదులను భక్తులు అధిక సంఖ్యలో తిలకించి తీర్థ ప్రసాదులు తీసుకున్నారనీ. ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ మనసాని నర్సింహాయ్య గుప్త ప్రతిభా ప్రకటనలో తెలియ చేసారు.

'మన భారత దేశం' ప్రదర్శన

హైదరాబాద్, మే 6

క్షేత్ర ప్రచార కార్యాలయం ఆధ్వర్యాన ఈ నెల 8 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు 'మన భారత దేశం' అనే చెరుతో ఒంగోలు పట్టణంలో ఒక ప్రదర్శన ఏర్పాటు చేసారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని గురించి వివరించే పటాలకాల పటాలు బార్డులు బాయా చిత్రాలు మొదలైనవి ఇందులో ప్రదర్శిస్తారు ఈ నెల 4 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ఉండే ఈ ప్రదర్శనను, ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల మధ్య సందర్శించవచ్చు

యునెస్కో సాంస్కృతిక విభాగం డైరెక్టర్‌గా ఇ. పి. దాస్

ప్యారిస్, మే 6 (ఏ ఎఫ్ పి)

ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంస్కృతిక మండలి (యునెస్కో) లో కొత్తగా ఏర్పాటు చేసిన సాంస్కృతికాభివృద్ధి విభాగం డైరెక్టర్‌గా భారతరాయబారి శ్రీ ఇ పి దాస్‌ను నియమించినట్లు నిన్న ప్రకటించారు

శ్రీ దాస్ 1966నుండి యునెస్కోలో భారత శాశ్వత ప్రతినిధిగా పనిచేస్తున్నారు

పారిస్‌లోని భారత రాయబార కార్యాలయంలో సమాచారశాఖ డైరెక్టర్‌గాను ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధిగాను పుదుచ్చేరిలో విద్యాశాఖ డైరెక్టర్‌గాను కూడా పని చేసారు,

స్థానికులకు పాతికమంది ఉద్యోగాలు ఇవ్వాలని బెంగాల్‌గవర్నర్ సూచన

త్వరలో చట్టం చేయదలచినట్లు వెల్లడి

కలకత్తా మే 6 (యు ఎన్ ఐ)

కేవలం స్థానికులకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని, కొంతకాలం పనిచేసిన వారికి గుర్తింపుకార్డు ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చట్టం తేయాలని ఆలోచిస్తున్నది.

రాష్ట్ర పరిస్థితిని చక్కబరచడానికి గవర్నరు శ్రీ ఎస్ ఎస్ ధావన్ ఉభయ సభలముందు చేసిన తన ప్రసంగంలో సూచించిన పరిష్కారమార్గాలలో పైన పేర్కొన్నదొకటి

గవర్నరు తన ప్రసంగాన్ని పారంభించడానికి ముందు ఉర్దూ జననేమ నినదుడుతప్ప తక్కిన సదస్యులందరూ వాకౌట్ చేసి తర్వాత కొంతసేపటికి తిరిగి వచ్చారు

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తమకిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించినదని గవర్నరు తన ప్రసంగంలో తెలియజేశారు

పూర్వపు ప్రభుత్వం కాలమందు విడుదల చేసిన కిమినల్ కేసులను ఉపసంహరించుకోవడం వల్ల రాష్ట్రాంగాన్ని కల్గిన

వరదలకు కారణమైన అతివాద చర్యలు ఉద్భవించినాయని ఆయన అభిప్రాయపడ్డారు

ప్యాక్టరీల తోటలు మూసివేయడం లేదా తరుముండు విధిగా నోటీసు ఇవ్వాలని ఆదేశించే ప్రభుత్వం ఒక చట్టం తెయదలచినదని కూడా ఆయన పేర్కొన్నారు

ఏదుద్యోగాన్ని తొలగించడానికి కార్మికులకు జీవనోపాధి అందుబాటు వరాన మైన పథకాలను అమలు పరిచదలచినట్లు కూడా ఆయన తెలిపారు

42 వేల డెటోనేటర్ అపహరణ

అన్నసోలి మే 6 (పి టి ఐ)

అమూరియా పోలీస్ సేవిస్ కింద గల సిరిపూర్ కాగ్జ్ నగరానికి తెచ్చిన గిర్డంగి నుండి బాగా శక్తి వంతమైన సుమారు 42 వేల డెటోనేటర్లను నిన్న తెలియరు జామున అపహరించినట్లు నేడిక్కడి తెలియ వచ్చినది

సాయుధులైన దుండగులు గిర్డంగి కావలి దాంపై పడి వారిని నిర్బంధించి డెటోనేటర్లను ఎత్తుకు పోయినట్లు తెలుస్తున్నది

గత సంవత్సరం ఏప్రిల్ 6 వ తేదీన 81 వేల శక్తి వంతమైన డెటోనేటర్లను 17 వేల అడుగుల సేఫ్టీ ఫ్యూజ్‌ను అపహరించారు

వరంగల్ జిల్లా గీత పనివారి సమస్యలపై కలెక్టరుకు విజ్ఞాపన

వరంగల్, మే 6

వరంగల్‌లో గీత పారిశ్రామికుల ఇబ్బందులను జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కాసాని నారాయణ రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార సమితి సంచాలకుడు శ్రీ మాదన్ జగన్నాథం పార్టీ నాయకులు కలసి ఒక మెమొరాండమును జిల్లాకలెక్టర్ శ్రీ కె ఆర్ వేణుగోపాల్‌కు సమర్పించారు

అమెమొరాండంలో ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు కక్షలతో జరుపుకోవడం మహాపాపం పద్ధతిద్వారా గీత పారిశ్రామికులను విరుద్యోగులనేసి లొంగదీసుకొనే ప్రయత్నానికి తలపడినారనీ ఇట్టిరాజకీయ కక్షలకు అవకాశము నీయవద్దనీ, కలెక్టరుకు విజ్ఞప్తి చేసుకున్నారు ఈమహాపాత్ర విధానము పాతతో సుమారు పంద గ్రామాలలోని రైతులు మహాపాత్రకు వయత్నాలు చేస్తున్నారనీ. అరైతులు మహాపాత్ర పెట్టి గీత పారిశ్రామికులను లొంగదీసుకొని జాని నలుగా చేసుకొని ఆ పేదవ ప్రభుత్వాలకు ఉమ్మడిపెట్టి ఇక్కట్లకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు

ఈకాలములో గూడా రాజకీయ కక్ష సాధనలకై, గీతపారిశ్రామికుల స్వేచ్ఛను అరికట్టడయేగాక, ఈవిధమైన అవాగరక వర్తనులలో పన్తిడి తెచ్చుట. వారిని నిరుద్యోగులుగా చేయుట వలు ఆదాయమునకు నష్టమే కలిగించుట సహించరానిదనీ అరైతులు తక్కువ యని తలంచినచో "హక్కు మాలిన" న్యాయసమ్మతంగా హెచ్చు రేయించుకొనుటలో తమకు ఏ లాటి అభ్యంతరమూ లేదనీ. అవసరమైనచో వారికి ఆ విషయంలో తమ సహకారాన్ని అందజేయగలమనికూడా వారు అనివేదికలో తెలియ చేసారు.

స్వర్గీయ స్థానం చిత్రపటావిష్కరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 6

స్వర్గీయ స్థానం నరసింహారావు చిత్రపటాన్ని న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం పేదిక్కడ సంగీత నాటక అకాడమీ హాలులో ఆవిష్కరించారు.

భారత దేశంలోకల్లా గొప్ప రంగస్థల నటులలో ఒకరైన శ్రీ స్థానం నరసింహారావు ప్రతిభా విశేషాలను ఆయన సంస్మరించారు.

రంగస్థలం పైన అడుగు పెట్టడానికి శ్రీలు సిద్ధంగా లేని రోజులలో శ్రీ స్థానం శ్రీ పాత్రలు ధరించి ఆలోటును తీర్చారని ఆయన అన్నారు

శ్రీయుతులు కె. వి. గోపాలస్వామి, పి శ్రీరామ శాస్త్రి శ్రీనివాస దక్షవర్తి పనల మార్యభం,దరావు కూడా ప్రసంగించారు

శ్రీ నరసింహం నాట్య కళ ప్రత్యేక సంచికను కూడా ఆవిష్కరించారు

శ్రీ ఎం ఎస్, పద్మరావు వందనసమర్పణ చేశారు

శ్రీనగర్ కాలనీ గుడిసె వాసుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 6

యెల్లారెడిగూడాలోని శ్రీనగర్ కాలనీ వద్ద 40 గుడిసెలను తొలగించవద్దని ఆ నివాసం వాసి శ్రీ ఎ రాజయ్య మునిసిపల్ కార్పొరేషనుకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు

గుడిసెలను తొలగించకుండా కార్పొరేషన్ అధికారులు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తున్నది

వరంగల్ డి.ఐ.జి. గా ఎమ్. ఇ. రెడ్డి

వరంగల్, మే 6 (పి టి ఐ.)

వరంగల్ విభాగం పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా శ్రీ ఎమ్ ఇ రెడ్డి నిన్న పదవీ బాధ్యతలు స్వీకరించారు

మహాశయులారా!

10 మే 1971 తేదీన

ఆర్. జి. బుల్‌చంద్ అండ్ కంపెనీ

ప్రారంభించబడుచున్నదని

ప్రకటించుటకు మేము సంతోషిస్తున్నాము

ఇచ్చుట మీకు అవసరమైన

రెడీమేడ్ దుస్తులు, హోసరీ, నూటింగులు, షర్టింగులు

బెడ్‌లినెన్‌లు మున్నగునవి ఎంపిక చేసుకోవచ్చును

స్నేహితులు, అభిమానులు మరియు సహచరులు మా షోరూమ్‌కు

ఉ 11 నుండి 8 గం. వరకు విచ్చేయ గోర్తాము

తిలక్ రోడ్డు (అబిడ్స్) హైదరాబాదు ఫోన్: 52278

"BREEZE"

పోసుద్వారా హిందీ నేర్చుకొనండి

భారతదేశంలోగాని, లేదా విదేశాలలోగాని ఎక్కడ నివసిస్తున్నారో ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా మీరు హిందీ నేర్చుకొనుటకు అవకాశమున్నది హిందీభాష తెలియని భారతీయులకు మరియు విదేశీయులకు హిందీబోధించుటకుభారత ప్రభుత్వ సెంట్రల్ హిందీ డైరెక్టరేటువారు తమ తదుపరి కరస్పాండెన్సుకోర్సును 1971 జులై 1వ తేదీనుండి ప్రారంభిస్తున్నారు

ప్రస్తుతం పారంభించబడు రెండు సంవత్సరముల హిందీప్రవేశ కోర్సు కేవలం పారమితులకొరకు ప్రత్యేకించబడినది రెండవ సంవత్సరాంతమున స్వదేశములోగాని విదేశాలలోగాని వివిధ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడును

యోగ్యత: అభ్యర్థులు 1-7-1971 తేదీనాటికి 16 సం. కంటె హెచ్చువయసు గలవారైయుండవలెను హిందీ మాతృభాషగా లేనివారు మాతృభాషలో ప్రవేశపరీక్షలు పనుకుమబోధనాభాష ఇంగ్లీషయిఉన్న కారణంగా ఇంగ్లీషు భాషలో చదువుట తెలిసియుండవలెను

ఫీజు: భారత దేశములో నివసించు విద్యార్థులకు ఆమ మాత్రమైన సంవత్సర ఫీజు దిగువ తెల్పిన విధంగా ఉంటుంది

అడ్మిషన్ ఫీజు: రూ. 5/-

ట్యూషన్ ఫీజు: రూ. 16/- (సంవత్సరమునకు)

అడ్మిషన్ జరుగు సమయమున అడ్మిషన్ ఫీజు మరియు ట్యూషన్ ఫీజు ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు లేదా మరి యార్డర్లద్వారా డైరెక్టర్, సెంట్రల్ హిందీ డైరెక్టరేటు మూర్తిలీ-22 వారికి చెల్లించవలెను ఉచిత బోధనకు అవకాశము లేదు తరగతి పాఠములను 20 జూన్ 1971 తేదీలోగా అందజేయవలెను

అడ్మిషను ఫారము మరియు ప్రాస్పెక్టస్ కొరకు అభ్యర్థించువారు స్వంత చిరునామాగల (24 సె మి × 11 సె మి) కవరుకు 20 పైసల సొంపు అంటించి అసిస్టెంట్ డైరెక్టర్ (సి సి) సెంట్రల్ హిందీ డైరెక్టరేటు, కరస్పాండెన్సు కోర్సు డిపార్టుమెంటు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషియల్ వెల్‌ఫేర్, వెను బ్లాక్ నం. 7 రామకృష్ణాపురం, మూర్తిలీ-22 ఇండియా వారికి అందజేయవలెను

DAVP 71



విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్

మెప్పింప చేస్తుంది -

సాఫీ పొగతోనూ, కమ్మని రుచితోనూ

అత్యధికపు వెల 10 పై. 58

స్థానికపన్నులు అదనము

BF-5920-1R

'క్విట్ ఇండియా' ఉద్యమంపై 6 నెలలు ముందుగానే అప్పటి బొంబాయి గవర్నర్ జోస్యం

లండన్ మే 6 (ఎపి)

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ బ్రిటిష్ పయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బ్రిటన్‌పై విరోధ భావం రగ్గుకొడుతున్నా బ్రిటిష్ బొంబాయి గవర్నర్ 1942 మే నెల 1వ తేదీన వ్రాసిన లేఖలో హెచ్చరించారు. నిన్న రాత్రివరకు ప్రచురింపబడని అధికార పత్రమైన యీలేఖను గత రాత్రి బహిరంగ పరిచారు

బొంబాయి గవర్నర్ సర్ రోజర్ లుమ్లే, అప్పటి వైస్రాయ్ లిన్‌లిత్‌గోకు వ్రాసిన లేఖలో అవారంలో గాంధీ బొంబాయి పర్యటననుగూర్చి తన అభిప్రాయం తెలియజేసారు

బ్రిటన్‌పై తనకు అంతకు పూర్వం కన్నా ఎక్కువ విద్వేషభావం కలిగినదని మహాత్మాగాంధీ తనను కలుసుకున్న వారితో అన్నారని అందువల్ల త్వరలోనే మహాత్మాగాంధీ బ్రిటన్ వ్యతిరేక దృక్పథమ బహిరంగంగానే ప్రారంభించవచ్చు బని గవర్నర్ తన లేఖలో పేర్కొన్నారు

1942 ఆగస్టు 8వ తేదీన భారత జాతీయ కాంగ్రెస్ "క్విట్ ఇండియా" తీర్మానం ఆమోదించినది ఆ తరువాత గాంధీ నెహ్రూవంటి నాయకుల అరెస్టులు దానిపై అల్లరి చెలరేగడం జరిగినది మే నెల నుండి ఆగస్టు వరకు బొంబాయి గవర్నర్ వ్రాసిన లేఖలు రాగల వరిణామాలపై జోస్యం చెప్పినట్లు ఉన్నాయి

"క్విట్ ఇండియా" పేరిట వెలువడిన 1044 పేజీల గ్రంథంలో బ్రిటన్ భారత దేశాల మధ్య నానాటికి క్షీణిస్తున్న సంబంధాలను గూర్చి విపులంగా వివరించారు బ్రిటన్ నుండి అధికారం బదిలీ చేసిన పిదప వెలువడిన గ్రంథాలలో ఇది రెండవ సంపుటం.

ఈ గ్రంథంలో ప్రచురించిన సమాచారంలో చాలా భాగం ఇంతవరకు ఎవరికి తెలియదు లిన్‌లిత్‌గో స్వంత పెళ్ళ నుండి చాలా సమాచారం సేకరించారు

మహాత్మాగాంధీ నిరాహార దీక్ష ప్రారంభించే పక్షంలో ఆయన మరణించే వరకు ఆ నిరాహార దీక్ష కొనసాగించ విధ్యాలని అప్పటి బ్రిటిష్ మంత్రివర్గం అభిప్రాయ పడినది

మహాత్మాగాంధీని అరెస్టు చేయడానికి ఒక రోజు ముందు అనగా ఆగస్టు 9వ తేదీన భారత బార్మా వ్యవహారాల కార్యదర్శి అమెరికా బ్రిటన్ నుండి భారత వైస్రాయికి ఒక లేఖ వ్రాసి మహాత్మా గాంధీతో సహా ప్రముఖ నాయకులందరిని బ్రిటన్‌కు తరలించాలని కూడా సూచించారు

జీరాలో అర్హత్ మహాపూజా కార్యక్రమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 6

జీరాలోని గుజరాతీ గెస్ట్ హౌజులో స్థానిక జైన సంఘాలు ఏర్పాటు చేసిన మూడు రోజుల అర్హత్ మహాపూజ రవ తేదీ ఉదయం వదకొండు గంటలకు ప్రారంభమవుతుంది

12వ తేదీన బొంబాయి నుండి వచ్చిన జైన బాలిక దక్ష "దీక్షా స్వీకారాన్ని" చేస్తున్న సందర్భంగా ఈ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఇద్దరు జైన అధ్యాయుల విగ్రహం కురజ జయంత్‌కుమార్ ఇక్కడికి ఇటీవలే దీక్షా స్వీకార కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు

మే 9వ తేదీన ఉదయం 9 గంటలకు హైదరాబాద్ సికింద్రాబాద్ బొలారంజైన సంఘాలు కుమారి దక్షకు జైన అధ్యాయులకు సన్మానాన్ని జరుపుతాయి 10వ తేదీ ఉదయం 11 గంటలకు అర్హత్ మహాపూజా హాతి జరుగుతుంది ఉదయం ఏడున్నర గంటలకు "వర్షదాన్ యాత్ర" అనే ఊరేగింపును తీస్తారు.

ఢిల్లీ విమానాశ్రయంలో జాంబో ప్రయాణికులకై ప్రత్యేక భవనం

న్యూఢిల్లీ, మే 6 (యు ఎన్ ఐ)

జాంబో విమానాల ప్రయాణికులకోసం కొత్తగా 5వ లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన కొత్తభవనాన్ని కేంద్రయా కా సౌకర్యాల పౌర విమానశాఖల మంత్రి శ్రీ కరణ్‌సింగు నేడు సందర్శించారు,

కొత్త భవనం కంట్రోల్ టవరును వెనుక వైపున నిర్మించారు,

ప్రపంచశాంతి సంఘ సభలకు ప్రతినిధిగా సక్సేనా హాజరు

హైదరాబాద్, మే 6 (పి.టి.ఐ)

రాష్ట్రపతి కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ మనోహర్‌రాజ్ సక్సేనా ప్రపంచశాంతి సంఘంసమావేశంలో పాల్గొనడానికిరాష్ట్ర ప్రతినిధిగా వెళుతున్నారు.

ఈ సమావేశాలు బుడాపెస్టులో జరుగుతాయి

అయన తుమెల 9వ తేదీన ఢిల్లీ వెళ్ళారు.

చంద్రమండలం మట్టిని పరిశోధించే సాధనం

మాస్కో మే 6

"రిఫ్రా" అనే అటోమేటిక్ సాధనం సహాయంతో చంద్రమండలంమీది మట్టిని అప్పటికప్పుడు విశేష జాగరపడం మూలంగా లభించిన ఫలితాలు సౌరమండలంలోని ఇతర గ్రహాలనుగురించి పరిశోధనలు జరపడానికి బ్రహ్మాండమైన అవకాశాలను కలిగిస్తున్నాయని "రిసాయన శాస్త్రయు జీవితమూ" అనే సోవియట్ మేగజైను అభిప్రాయపడ్డాయి

క్రిందటి సంవత్సరం నవంబరు 17వ తేదీన చంద్రమండలంమీద దింపబడిన చంద్రశకటం "లూనోఖోద్"మీది అటోమేటిక్ సాధనం అమర్చబడింది.

ఈ "రిఫ్రా" అనే సాధనం "చంద్రమండలం మీద" "లూనోఖోద్" పయాణం చేసిన మార్గంలో బాలా విభాగాలలో మట్టిని విశ్లేషం జరిపింది అ మట్టిలో ఎల్యూమినియం, కాల్షియం, సిలికాన్, ఐరనుమెగ్నీషియం టిటానియం తదితర మూలభాతువులు ఎంతెంత భాగాలు వున్నాయో అది ఖచ్చితంగా నిర్ణయించి చెప్పింది చంద్రమండలంమీద పరిశీలనలు జరుపబడిన విభాగాలలో భూతత్వాన్ని అనుసరించి అత్యధికమైన అనుసరించి శిలల రసాయనిక కూర్పులో అనక్తి దాయకమైన తేడాలు కన్పించాయి

ఈ విశ్లేషణ ఫలితాలు ఇది వరకే ప్రాసెస్ చేయబడినవి. చంద్రోపరితలం మీద బ్రవాహాలు అధికంగా వుండనే ఎకడెమీషియన్ అలెగ్జాండర్ వినోగ్రడోవ్ నిర్ధారణం ధృవపరిచింది.

మన భూగోళానికి 400,000 లక్షల మీటర్ల దూరంలో చంద్రునిమీద ఈ "రిఫ్రా" బాలా క్లిష్టమైన పరిస్థితులలో పనిచేయవలసి వచ్చింది చ దదినభాగములో ఉష్ణోగ్రత 120 డిగ్రీలకుపైగా పెరుగుతుంది రాత్రివేళలో అది మున్నా డిగ్రీలకంటె బాగా చలిబడి పోతుంది

ఉద్యోగుల సమ్మెపట్టు ముఖ్యమంత్రి వైఖరిపై లక్ష్మీదాస్ విచారం

హైదరాబాద్ మే 6

ప్రభుత్వోద్యోగులసమ్మె విషయంలో ముఖ్యమంత్రి అనుసరించిన వైఖరిని ఆర్ అండ్ బి సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీదాస్ తీవ్రంగా ఖండించారు

ఉద్యోగుల నిరవధిక సమ్మెను తీవ్రతరం చేసే కార్యక్రమంలో అయినవివిధ సర్టిఫికేట్లను దాదాపు 780 మ్యాజిస్ట్రేట్లు స్వీకరించారు

అనంతపూర్, నందిగామ, నరసరావుపేట మార్కాపూర్ డిపోలలో జరిగిన సభలలో అయిన వసంగించారు పనుకొండలో జరిగిన దర్నా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు

సమ్మె విజయానికి చివరవరకు పోరాడవలసిందని అయిన ఉద్యోగులనుకోరారు

ఉద్యోగులలో చర్చలు జరపవలసిందని ముఖ్యమంత్రిని అయిన అర్థించారు

హన్మకొండలో బ్రహ్మంగారి ఆరాధన

హన్మకొండ మే 6

శ్రీపోతులూరి వీర బ్రహ్మంగారి అరాధన కార్యక్రమం గత మంగళవారం నాడు బ్రహ్మంగారి శిష్యురాలైన మునుల పాటి పిరవిచ్చిమాంబ మందిరంలో గురుదేవులు శ్రీ అబ్బూరి సాంబమూర్తి స్వాములవారు నిర్వహించారు

పరిసర ప్రాంతాలనుండి అనేకమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి గురుదేవుల ఆశీస్సులు పొందారు

ఈ సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసిన సమాజానికి రాష్ట్ర గురుదేవతక్ష సమాజం అధ్యక్షుడు శ్రీ డి రంగారావు అధ్యక్షత వహించారు

గురుదేవులు శ్రీ సాంబమూర్తి స్వాములవారు ఉపన్యసిస్తూ జన్మ కర్మలు, బ్రహ్మంగారి మహిమ గురువుతో సాంప్రదాయము, అధ్యాత్మిక ప్రభావము భక్తులు మోక్షమార్గమును అనుసరించుటకు వివిధ ధర్మమార్గములను వివరంగా ఉద్బోధించారు

మానవులు దేవదానవపీడ సహజమైనదని నత్వవిచారణతో మెలగితే గురుదేవులకు వినయవిధేయులుగాఉండి తరించవలసిందిగా అధ్యక్షోపన్యాసంలో శ్రీ రంగారావు విజ్ఞప్తి చేసారు



సంగారెడ్డిలో ఐటిఏల జరిగిన గాంధీ శతజయంత్యుత్సవ పాఠశాల దినోత్సవసందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి ప్రసంగించినప్పటి దృశ్యం

పలంచోట్ల నిరాహార దీక్షల కొనసాగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, మే 6

రాష్ట్ర సంఘం ఆదేశానుసారంగా హుజూరాబాద్‌లో ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన "రిలే నిరాహార దీక్షలు" ఈ నెల 2వ తేదీ నుండి ప్రారంభించారు. గత సోమవారం నాడు ఈ కింది ఉద్యోగులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు

శ్రీయుతులు ఇ. మదన్‌మోహన్ రావు (ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు) భీమదేవరపల్లి ఈ. లింగయ్య (ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి హుజూరాబాద్), సి కిషన్ (ఉపాధ్యాయుడు హుజూరాబాద్), సి.కనకయ్య (పశుపాని హుజూరాబాద్), ఎమ్. పోశయ్య (హుజూరాబాద్), ఎమ్. యాదగిరి (పశుపాని హుజూరాబాద్), కె జె మోహన్ రావు (సంయుక్త కార్యదర్శి ఎయస్ టివో యూనియన్ హుజూరాబాద్) ఎమ్ తిరుపతి (తహసీల్ కార్యాలయం), కె మదనయ్య (పశుపాని తహసీల్ కార్యాలయం)

దేవరకొండ

జిల్లా సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశానుసారంగా గత సోమవారం నుండి తహసీల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

గత మంగళవారం నాటి నిరాహార దీక్షలో ఈ కింది రెండవ జట్టు పాల్గొన్నారు

శ్రీయుతులు మహమ్మద్ అబ్బాసీ ఖాన్ వి ముత్యాలు మహమ్మద్ ఖలీల్లా వి కిష్టయ్య బి బంగయ్య మహమ్మద్ నిరంజన్. నయ్యద్ జహంగీర్ అలీ.

కోరికలు నెరవేరు వరకు నిరాహార దీక్షలద్వారా ఈనిరవధిక సమ్మెను కొనసాగించాలనీ, ప్రభుత్వం అవసరంలేదని నిరక్షరాస్యులకు స్వాస్థిచెప్పి వెంటనే సంఘటితులు జరిపి న్యాయ సమ్మతమైన కోరికలను నెరవేర్చవలసిందిగా సంయుక్త కార్యాచరణ సమితి తీర్మానం అమోదించింది.

ఆదిలాబాద్

సంయుక్త కార్యాచరణ సమితి ఆదేశానుసారంగా ఎన్ జి వోలు చేస్తున్న నిరవధికసమ్మె ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నది

వివిధ సంఘాలకు చెందిన నాయకులు సత్కారాలు కలిసి జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాలను సందర్శించారు

బోధన్‌లో 98శాతం, నిర్మల్‌లో 98 శాతం, వర్గోలలో 100శాతం, లక్షెట్టిపేటలో 100శాతం మంచిర్యాలలో 100 శాతం, చిన్నూర్‌లో 100శాతం, ఆసిఫాబాద్‌లో 98శాతం, ఉట్నూర్‌లో 98శాతం సమ్మె విజయవంతంగా కొనసాగుతున్నట్లు సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ తెలియజేసారు.

ఈ కింది 6వజట్టు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

శ్రీయుతులు శివన్న, గంగన్న, శంకర్ (గాంగ్‌మెన్), బి ఎస్. మూర్తి, వి. లక్ష్మణ్ (ఉపాధ్యాయులు), ఉస్మాన్ ఖాన్ (డ్రైవర్), పోచన సయ్యద్ మహమూద్ (డ్రైవర్).

గత సోమవారంనాడు ఏర్పాటు చేసిన ఎన్ జి వోల బహిరంగ సమావేశానికి శ్రీ పుదిపెద్ది రావు అధ్యక్షత వహించారు. వివిధ సంఘాలకు చెందిన నాయకులుసమావేశంలో ప్రసంగించారు.

మహబూబ్‌నగర్

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్‌లో ఎన్. జి. వోలు కొనసాగిస్తున్న సమ్మె సందర్భంగా గత మంగళవారంనాడు 18మందిని పోలీసులు అరెస్టు చేసారు.

ఎన్ జి.వోల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వీరన్న, వైద్య సిబ్బందిసంఘం అధ్యక్షుడు శ్రీ ముదిస్వామి, కార్యదర్శి శ్రీ సాయిలు 4వ తరగతి సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ మరి 9మంది అరెస్టుఅయినవారిలో ఉన్నారు

శ్రీయుతులు కె నారాయణ, మరి [illegible] సమాచారం స్వీకరించారు

వ్యాపార సరళి

ఉస్మానగంజ్ ధరలు

మెసర్స్ కె అయ్యప్పకాశ్‌రామ్ అండ్ కంపెనీ

6-5-71

తెలంగాణ్ణాలు	100-00	110-00
దప్పి	76-00	78-00
పచ్చలు	68-00	72-00
నువులు	80-00	148-00
ఉండలు	100-00	105-00
ఎర్రకందులుచిన్నవి	90-00	95-00
పెసలు	115-00	120-00
మినుములు	145-00	150-00
శనగలు	80-00	86-00
ఉలవలు	68-00	70-00
తెల్లమ	100-00	115-00
నల్లమ	55-00	56-00
తుదలు	46-00	55-00
మక్క తొన్నలు	64-00	65-00
మిర్చి	300-00	440-00
చింతపండు	70-00	180-00
ఎలిగడ	60-00	110-00
ఉలిగడ	10-00	17-00
గోదుమలు	85-00	95-00
ఎర్ర గోదుమలు		—
కుసుమలు	100-00	103-00
నువ్వులు	270-00	300-00
ఇతర పప్పులు		—
పెదవి	225-00	226-00
అముదాలు	127-00	128-00
పెద కింది పప్పు	148-00	148-00
చిన్న కింది పప్పు	188-00	188-00
మిపప పప్పు	198-00	200-00
పెసర పప్పు	162-00	165-00
శనగ పప్పు	105-00	106-00
సిరికపగ పప్పు	124-00	125-00
ధనియాలు	190-00	240-00
జీలకర్ర	100-00	110-00

అమెరికన్ పార్లమెంటు భవనంవద్ద రాజధ్ధ వ్యతిరేక ప్రదర్శన

వాషింగ్టన్, మే 6 (ఎపి)

వియత్నామ్ యుద్ధానికి వెంటనే స్వస్తిచెప్పాలని కోరుతూ సుమారు మూడు వేల మంది నిన్న అమెరికా పార్లమెంటు భవనం వరకుపెళ్లి ప్రదర్శనలు జరిపారు.

అనుమతిలేకుండా గుమికూడినారనే నేరంపై వందలాది మందిని పోలీసులు అరెస్టు చేసారు.

బంగ్లాదేశ్‌లో ఆహార కొరత ఉన్నట్టు పాకిస్తాన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ మే 6 (పి టి ఐ)

తూర్పు బెంగాల్‌లో ఆహార కొరత ఉన్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం నేడుఅంగీకరించినది.

తూర్పుబెంగాల్‌లోని సైనిక అధికారులు ఆహారధాన్యాల వంపకం విధానాన్ని సరిచేస్తున్నారని ఆహార కొరతలను తొలగించ ప్రయత్నిస్తున్నారని పాకిస్తాన్ రేడియో ప్రకటించినది తూర్పుబెంగాల్‌లోని నదీ మార్గాలను సైనికాధికారులు అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటున్నారని కూడా పాకిస్తాన్ రేడియోపేర్కొన్నది.

అమెరికా సెనెటర్ రాబర్ట్ కెన్నెడీ ఇటీవల తూర్పుబెంగాల్ పరిస్థితి విషమంగా ఉన్నదనిచేసిన ప్రకటనను పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి విమర్శించారు.

ఆస్ట్రేలియానుండి లక్షల డాలర విలువ చేసే ధాన్యం సరఫరా

కాన్‌బెరా, మే, 6 (రాయిటర్)

భారతదేశానికి 1970-71 సంవత్సరానికై నాలుగు లక్షల మూడువేల టాన్ల విలువచేసే ఆహార ధాన్యాలను పంపుతున్నట్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి రిజినాల్డ్‌స్పార్ తెలిపారు

ఈ ధాన్యాన్ని కలుపుకొని ఈ సంవత్సరం భారతదేశానికి ఆస్ట్రేలియా ఇస్తున్న ఆహారసహాయం విలువ 44 లక్షల 78 వేల డాలర్లు ఉంటుంది

కొలంబో పథకాన్ని ప్రారంభించి [illegible] భారతదేశం అత్యధికంగా [illegible] పొందుతున్నది.

నేల 200 అడుగులు క్రుంగి 20 మంది గ్రామస్తుల మృతి

చిలోటిమి మే 6 (రాయిటర్)

ఇక్కడికి పదిమైళ్ళ దూరంలోని ఒక గ్రామంవద్ద నేల క్రుంగిపోయిన ప్రమాదంలో 20 మందికిపైగా మరణించారు 80 ఇళ్ళు భూమిలోకి కూరుకుపోయాయి.

సెయింట్ జీన్ వియన్నీ అనే గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది

20 మంది జాడతెలియడంలేదు. గ్రామ జనాభామొత్తం రెండువేల

700 అడుగుల వెడల్పున, 200 అడుగుల లోతున ఈ గుంట ఏర్పడింది.

80 ఇళ్ళు క్రుంగిపోయిన వేలో కప్పబడిపోయాయి.

ఈ దుర్ఘటన రాత్రివేళ జరిగింది. ఇది జరిగినప్పుడు వర్షంకూడా కురుస్తుండటంవల్ల ప్రమాదంలో చిక్కుకున్న వారినీ కాపాడటం దుర్లభమైనది

బాను సి. వి. రామన్‌ల మృతిపట్ల బెంగాల్ అసెంబ్లీ సంతాపం

కలకత్తా, మే 6 (యు ఎన్ ఐ)

పార్వర్తులాకుటుంబీకుడు శ్రీ హేమంత కుమార్ బాసు. డాక్టర్ సి వి రామన్, ఇంకా 14 మంది మాజీ శాసనసభ్యుల మృతిపట్ల నేడు వెల్లడించిన విధాన సభసంతాపాన్ని ప్రకటించింది

అతర్యాతమరే కార్యక్రమాన్ని రేపట్టకుంటా రేపటివరకు సభవాయిదా వేసారు

ప్రభుత్వ స్వీకరణానంతరం ఓడీఆకు కూలీరేట్ల తగ్గుదల

శాసనసభ్యుడు రజబ్ అలీ విమర్శ

హైదరాబాద్, మే 6

బీడీ ఆకుల పరిశ్రమను ప్రభుత్వం చేపట్టిన తర్వాత ఆకు లీ రేటు వంద ఆకులకు పదిన్నైనలనుండి ఐదున్నైనలకు పడిపోయిందనీ, పరిశ్రమవారు ఎన్నో విధాల మరపిటుకోవాల్సి వచ్చి లేకపోయి సందువల్ల గిరిజనులలోనేగాక వెనుకటి బీడీ ఆకు కార్మికులు గత 10 రోజులనుండి సమ్మెచేస్తున్నారని ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ కూలీలసంఘం అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ ఖమ్మం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ టి వి ఆర్ దండం నాయుక్కలు ఈ మెమొరాండాన్ని ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు

బీడీ ఆకు కాంట్రాక్టర్లు అటవీశాఖలోని అధికారుల సహకారంతో లావాదేవీలు మూలంగా ప్రభుత్వానికి అటవీశాఖ వదలివేసే ఆదాయం తగ్గిపోయిందని వారు పేర్కొన్నారు.

అధికారులు లాబూలివడి వందఆకులు ఇందలి నబీడీలకుకట్టలలో 100వరకు చేర్చి కట్టడం మూలంగా అటు ప్రభుత్వానికి లక్షల రూపాయల నష్టం ఇటు కూలీలకు కూలీరేటు తగ్గిపోయిందని వారు పేర్కొన్నారు

కూలీ రేటు తగ్గించడంపై పోరాడుదామంటే ఇప్పటివరకూ ప్రభుత్వం ఆలకించడంలేదని వారు అలిపారు

ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని కార్మికులకు న్యాయం జరుగేటట్టు ప్రభుత్వ ఆదాయం దక్కుతున్న విధంగా జాగ్రత్త వహించవలసిందనికూడా ఈ సభ్యులు కోరారు

